"ఒరే, పొలయ్యా! ఆ నాసంపదనంతా, నీకిప్పిస్తాను. కానీ, ఒక్క షరతు," అన్నాడు వరదయ్య.



"ఏమిటది?" అని అడిగాడు, పొలయ్య ఆత్రంగా.

"అదృశ్యంగా ఎల్లప్పుడూ నిన్ను అంటి పెట్టుకుని ఉంటాను. ఇంటి పెత్తనమంతా నాకు అప్పగించాలి," అన్నాడు వరదయ్య.

ధనం మీది ఆశతో పొలయ్య వెనకా ముందూ ఆలోచించకుండా వరదయ్యదయ్యం పెట్టిన షరతును అంగీకరించాడు. తర్వాత వరదయ్య, తను రహస్యంగా దాచిఉంచిన ధనాన్ని పొలయ్యకు అప్పగించాడు. పొలయ్య ఇంటి పెత్తనం వరదయ్యదయ్యం చేతిలోకి వచ్చింది. ఆ క్షణం నుంచీ ఆ ఇంటి బతుకు నరక ప్రాయమైంది. ఇంట్లో పొలయ్య తల్లి, భార్య, ముగ్గురు పిల్లలతోసహా ఆరుగురుండే వారు. ప్రతి రోజు వాళ్ళ భోజనానికి సరిపడే బియ్యంలోంచి అడ్డెడు పొదుపు చెయ్యాలి. ఏమాత్రం రుచిలేని పిచ్చడి, నీళ్ళ మజ్జిగతో



భోజనం మ్రింగించాలి. పిండగల్లో పిండి వంటలు నిషేధం.

వరదయ్య దయ్యం ఇంట్లో చేరక మునుపు పొలయ్య ఇంత కఠినంగా మాడేవాడు కాదు. పొలయ్య ఇంత క్రూరంగా ఎందుకు మారాడో ఇంట్లో వాళ్ళకు అర్థంకాలేదు.

ఇలా ఉండగా పొలయ్య కూతురు పిదేళ్ళ పార్వతికి జబ్బు చేసింది.

''పార్వతిని పక్క ఊరి వైద్యుడి వద్దకు తీసుకువెళ్ళాలి. ఇనప్పెట్టెలో కొంత డబ్బు తీసుకోవచ్చా?'' అని అడిగాడు పొలయ్య, వరదయ్య దయ్యాన్ని.

''వద్దు. ఉపవాసం పరవక్షధం అన్నారు కదా పెద్దలు. పస్తు పెడితే జ్వరం దానంతట అదే తగ్గిపోతుంది,'' అన్నది వరదయ్య దయ్యం.

''తగ్గే సూచన లేదు. ఒకవేళ జరగ కూడనిది జరిగితే,'' అన్నాడు పొలయ్య ఆందోళనగా.

''అదీ మనకు లాభమే. ఈ కాలంలో ఆడపిల్ల పెళ్ళి మాటలా? బోలెడు ఖర్చు. అదంతా మిగిలి పోతుంది,'' అన్నది వరదయ్య దయ్యం వికటంగా నవ్వుతూ.

ఆ మాటకు పొలయ్య దిగ్భ్రాంతి చెందాడు.

కూతురి ఆరోగ్యం పట్ల భర్త ఉదాసీనతకు ఆగ్రహం చెందిన పొలయ్య భార్య ఆదిలక్ష్మి, ఇనప్పెట్టెకు దొంగ తాళంచెవి సంపాయించింది. భర్త ఇంట లేని సమయం చూసి ఇనప్పెట్టెను తెరిచి, డబ్బు తీసి కూతురికి రహస్యంగా వైద్యం చేయించింది. కూతురి జ్వరం తగ్గుముఖం పట్టింది.

తనకు తెలియకుండా ఆ ఇంట్లో ఏదో జరిగిపోతోందని వరదయ్య దయ్యానికి అనుమానం వచ్చి, ఒక రోజు పొలయ్య వెంట పోకుండా ఇంటి వద్దే కాపుకాసింది. దానికి ఏం జరుగుతున్నదీ తెలిసిపోయింది.

ఆ రాత్రి పొలయ్య ఇంటికి తిరిగి రాగానే, వరదయ్య దయ్యం గుండెలు బాదుకుంటూ, ''ఒరే, నట్టింటి భోషాణంలో ఏముందో వెళ్ళి చూడు,'' అన్నది.

పొలయ్య వెళ్ళి చూస్తే, అందులో రెండు రకాల భస్మాలు, లేహ్యం, ఒక కషాయం సీసా కనిపించాయి. అంతలో అక్కడికి వచ్చిన భార్య కేసి, ''ఏమిటిదంతా?'' అన్నట్టు చూశాడు పొలయ్య.

''ఔను, నేనే ఇనప్పెట్టెను దొంగతనంగా తెరిచి, డబ్బు తీసుకుని బిడ్డకు వైద్యం చేయించాను. అది తప్పా? బిడ్డ వైద్యానికి కూడా ఉపయోగపడని డబ్బు మనకెందుకు? నీకు డబ్బేగనక అంత ముఖ్యమై

కుంటే చెప్పు. నీతో ఉంటూ కడుపులు మాడ్చు కుని కొద్ది కొద్దిగా చావడంకన్నా, అందరంకట్ట కట్టుకుని ఒక్కసారిగా ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటాం,'' అన్నది భార్య కన్నీళ్ళతో.

పాలయ్య ఏమీ మాట్లాడకుండా వడ్డనంగా అక్కడి నుంచి వెళ్ళిపోయాడు. ఆ రాత్రంతా నిద్రపోలేదు. తెల్లవారాక ఒక నిర్ణయానికి వచ్చాడు. ఇనప్పెట్టె తెరిచి, కొంత డబ్బు తీసి భార్యకు ఇస్తూ, ''నన్ను క్షమించు లక్ష్మీ. సరైన సమయంలో బిడ్డకు వైద్యం చేసి ప్రాణాలు కాపాడామూ చాలా సంతోషం. ఈ డబ్బుతో ఇంటికి కావలసినవాటినన్నిటినీ కొనుక్కుని, పిల్లలకు ఏ కొరతా లేకుండా చూసుకో,'' అన్నాడు.

ఇది చూస్తూనే వరదయ్య దయ్యం పాలయ్యను పేరట్లోకి తీసుకుపోయి, ''ఒరే పాలయ్యా! నువ్వు నాకిచ్చిన మాట తప్పావు'' అన్నది కోపంగా.

''నేను వ్యాపారస్థుణ్ణి. మాట తప్పడం నాకు అలవాటే,'' అన్నాడు పాలయ్య తాపెగా.

''మనవంశం వాళ్ళు తరతరాలుగా ఐశ్వర్యవంతులుగా ఉండాలని, ఇదంతా చేశాను. మాట తప్పితే అధోగతి పాలవుతావు'' అన్నది వరదయ్య దయ్యం.

''నా అధోగతి సంగతి కాలమే నిర్ణయిస్తుంది. ఐనా ఐశ్వర్యం ఉన్నది ఎందుకు? మనమూ అనుభవించక, ఎదుటి వారికీ ఇవ్వక ఇనప్పెట్టెలో దాచి కాపలా కాయడానికా? ఇంట్లో వాళ్ళ కడుపు మాడ్చి, చివరికి కన్న బిడ్డకు వైద్యం కూడా చేయించలేని ధనం ఎందుకు? నువ్వూ డబ్బు మీది దురాశతోనే బంధుమిత్రులందరినీ వదులుకున్నావు. అమూల్యమైన ప్రేమానురాగాలకు దూరమై చచ్చినా ధనపిపాసను చంపుకోలేక దయ్యంలా అశాంతితో తిరుగుతున్నావు. నీకు ఎప్పుడో పట్టిన దుర్గతి నాకు మునుముందు పట్టకూడదనే ఈ నిర్ణయానికి వచ్చాను,'' అన్నాడు పాలయ్య.

''ఔరా, పాలయ్యా! ఇన్నాళ్ళకు నా కళ్ళు తెరిపించావు. నీ మాట అక్షరాలా నిజం. నా ధనం కూడా నీవద్దే ఉంచుకుని, నీ భార్యా పిల్లలకే కాక, నిన్ను ఆశ్రయించినవారికీ సాయపడుతూ, సంతోషంగా జీవించు,'' అంటూ వరదయ్య దయ్యం మాయమయింది.



మహనీయుల జీవితాల్లో ఆసక్తికర ఉదంతాలు (7)

అత్యద్భుత నిరూపణ!

ఆరవ మొగల్ చక్రవర్తి ఔరంగజేబు (1659-1707) ఎవరితోనూ స్నేహంగా మసిలేవాడు కాదు. అయితే, కొన్ని అనివార్య రాజకీయ నిర్బంధాల కారణంగా వివిధ సమయాలలో విభిన్న రాజకుమారుల ప్రవర్తనను సహిస్తూ, కపట మైత్రీ భావం కనబరచేవాడు.

రాజస్థానలోని జోధ్‌పూర్ రాజ్యాన్ని కబళించాలని ఔరంగజేబు కాంక్షించాడు. అయితే, జోధ్‌పూర్ రాజు మహారాజా యశ్వంతసింగ్ ఆయన కన్నా అన్నివిధాలా అధిక బలసంపన్నుడుగా ఉండేవాడు.

ఒకసారి ఆగ్రాకు విచ్చేసిన మహారాజా యశ్వంత, ఆయన కుమారుడు పృథ్వీసింగ్, రాచమర్యాదగా ఔరంగజేబును చూడడానికి వెళ్ళారు. మొగల్ చక్రవర్తి వారిని స్వయంగా వెంటబెట్టుకు వెళ్ళి తన సుందర ఉద్యానవన అద్భుతాలను చూపిం



చాడు. మహారాజా వాటినన్నిటినీ చూసి ఆనందించి, అభినందించాడు. అయితే, ఔరంగజేబు ఉద్యానవనంలో ఒక మూలగా ఉన్న పెద్ద బోనును చూపినప్పుడు మాత్రం ఆయన ఎలాంటి ఆసక్తి కనపరచకుండా ముందుకు నడిచాడు. అది ఔరంగజేబుకు విస్మయం కలిగించింది. ఎందుకంటే ఆ బోనులో భయంకొలిపే పెద్దపులి ఒకటి అటూ ఇటూ తిరుగుతున్నది!

"మహారాజా, తమరెప్పుడైనా ఇలాంటి పెద్దపులిని చూశారా? దాని గాండ్రింపు వింటే చాలు, ధైర్యవంతులుసైతం జడుసుకుని పరుగులు తీయవలసిందే," అన్నాడు ఔరంగజేబు.

యశ్వంతసింగ్ పులికేసి ఓసారి యథాలాపంగా చూసి, ఔరంగజేబు కేసి తిరిగి, "మీరు ఎలాంటి ధైర్యవంతుల గురించి చెబుతున్నారో నాకు తెలియదు. అయితే, మా రాజ్యంలో మాత్రం పిల్లలు కూడా ఇలాంటి మృగాలతో ఆటలాడుకుంటారు," అన్నాడు.

"అలాగా!" అన్నాడు ఔరంగజేబు హేళనగా.

"మీరు నా మాటను నమ్మడంలేదు, అవునా?" అని అడిగాడు రాజు తీవ్రంగా.

ఔరంగజేబు నవ్వుతూ, "అసలు మీ మాటల్లో మీకు నమ్మకం ఉన్నదా అన్నదే సందేహం. ఈ పులి తోకను తాకి, ప్రాణాలతో తప్పించుకోగల మగధీరుడు ఘనత వహించిన మీ జోధ్పూర్ రాజ్యంలో ఉన్నాడా?" అన్నాడు.

"మీ అవమానానికి కృతజ్ఞతలు!" అని మహారాజా, తన కుమారుడు పృథ్వీసింగ్ కేసి చూశాడు.

యువరాజు పృథ్వీసింగ్ తండ్రి సూచనను గ్రహించాడు. వెంటనే పులి బోను తెరుచుకుని లోపలికి జొరబడ్డాడు. ఆగ్రహంతో ఉన్న పులి అతడి మీదికి ఉరికింది. యువరాజు దాని తల మీద బలంగా కొట్టడంతో అది ఎగిరి వెల్లకిలా పడింది. అయితే, ఇది ఆరంభం మాత్రమే! ఔరంగజేబు అమితాశ్చర్యంతో గుడ్లప్పగించి చూస్తూండగా, యువరాజు, పులి నేలకు ఒరిగే వరకు దాంతో అతి భీకరంగా పోరాడాడు. అది చచ్చిందని తెలిశాక నఖశిఖ పర్యంతం గాయాలతో నెత్తురోడుతూన్న దేహంతో యువరాజు బోనులోంచి వెలుపలికి వచ్చాడు.

ఆ దృశ్యాన్ని చూసిన ఔరంగజేబు ముఖం పాలిపోయింది. నోట మాట రాలేదు. అయినా జోధ్పూర్ యువరాజు అసమాన ధైర్యసాహసాలనూ, శక్తిసామర్థ్యాలనూ, తండ్రి ఆనతిని గ్రహించి నెరవేర్చిన ఉత్తమ గుణాన్నీ ప్రశంసించక తప్పలేదు!

మహారాజా తన శిబిరానికి తిరిగివచ్చి, యువరాజు గాయాలకు చికిత్స చేయించడంతో అతడు త్వరలోనే కోలుకున్నాడు.

అయితే, ఔరంగజేబు మాత్రం తనకు జరిగిన గర్వభంగాన్ని మరిచిపోలేక పోయాడు. ఆ తరవాత కొన్నాళ్ళకు యువరాజును మోసపూరితంగా హతమార్చాడు. అయితే, అది వేరొక కథ! –(ఎం.డి)

చందమామ క్విజ్-4 సమాధానాలు

1. సునీలుడు.
2. రావణుడు; విభీషణుడు.
3. 1989 నవంబర్ 20.
4. 27
5. అనాదరణీయుడు.
6. వ్లాడిమీర్ మరియు వద్ధస్త్రీ.



గురువు – బరువు

విశ్వేశ్వరాయ్య మఠం అనే ఒక పెద్ద ఊళ్ళో, భగవద్గీత సప్తాహం నడుస్తోంది. ఊరిజనం అందరూ వారం రోజులుగా శాస్త్రిగారి గీతోపన్యాసాలు విని పరవశించి పోతున్నారు. ఆ దినం ఆఖరి ఉపన్యాసం. ముగింపుగా శాస్త్రిగారు ఇలా చెప్పారు:

"మహాజనులారా! ఈసారికి దైవం నాకు ఇంత మాత్రమే అవకాశం ఇచ్చాడు. నాకు మరొక చోట కార్యక్రమముంది. మోక్షసాధనకై నిరంతరం ప్రయత్నిస్తున్నప్పుడే, మానవ జన్మ సార్థకమవుతుంది. అందుకు దారి చూపించే గురువు దొరకాలి. అలాంటి గురువు మాకు దైవంతో సమానం. మీకందరికీ అలాంటి సద్గురువు యొక్క అనుగ్రహం ప్రాప్తించాలని మనసారా కోరుకుంటూ, మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను."

ఊరిజనం బరువెక్కిన హృదయాలతో, శాస్త్రిగారిని ఘనంగా సన్మానించి గౌరవంగా సాగనంపారు.


భగవద్గీత సప్తాహం శ్రద్ధగా విన్న వీర్రాజు, సుబ్బరాజు అనే భూస్వామి మిత్రులు ఇంటికి తిరిగిరాగానే, వీర్రాజు పరవశంతో, "అమ్మమ్మా! ఆ శాస్త్రిగారు ఎంతటి మహాపండితులో గదా! జీవిత పరమార్థాన్ని ఎంత అద్భుతంగా చెప్పారయ్యా!" అన్నాడు సుబ్బరాజుతో.

"అవునవును, ఆయన సరస్వతీ పుత్రులు!" అన్నాడు సుబ్బరాజు.

వీర్రాజు ఒక క్షణం ఆగి, "శాస్త్రిగారి మాటలు విన్నప్పటి నుంచీ, నాలో ఒక ఆవేదన బయలుదేరిందయ్యా, సుబ్బరాజూ. సద్గురువుని వెతికి పట్టుకుని, ఆయన పాదాల దగ్గర ఈ జీవితాన్ని సమర్పణ చేసుకుని తరించాలనిపిస్తోంది. నువ్వు కొన్నాళ్ళపాటు నా వ్యవసాయాన్నీ, ఇంటి పనులనూ చూసి పెడతానంటే, నేను ఆ పనిమీద వెళతాను, ఏమంటావ్?" అని అడిగాడు.

"నీ వ్యవహారాలు చూసి పెట్టడానికి నాకెలాంటి అభ్యంతరమూ లేదు. కానీ, ఒక్క

డా. వాడవల్లి చక్రపాణిరావు



వూ ట. గురువును వెతికి పట్టుకుని పరీక్షించి, వు నకు తగినవాడో కాడో నిర్ణ(యి) ంచు కునే స్థితిలోనే కవు కవు నంమాటే, వు నకు అసిలు గ ర్ర మతో పినేవ్వు ంటు ంది? ఆలోచించు కో,'' అన్నాడు చంద్రరాజు.

''నేను బాగా ఆలోచించే ఈ నిర్ణయా నికి వచ్చానయ్యా. శ్రీశైలం దగ్గర ఎవరో ఒక వు హాను భావుడు న్నాడట. గాలిలో అలా తేలు తు న్నాడనీ, నీళ్ళపైనడు స్తాడనీ, నిప్పుల్లో నర్తిస్తు న్నాడనీ చెప్పుకుంటున్నారు. పగలు పిరవు కరు ణతో భక్తులను అను గ్రహిస్తూ, రాత్రి సమయాల్లో మాయమై, హివా లయా లకు పొయ్యి తపిస్సు చేసు కుంటారట. నేను వెళ్ళి ఆ సాధు మహింగతేవు టో తెలు సు కుని వస్తాను,'' అన్నాడు.

వీరరాజులోని ఆవేశాన్ని అర్థం చేసు కున్న చంద్రరాజు, ''నువ్వు నిశ్చింతగా వెళ్ళిరా. శీఘ్ర కాలంలో నీకు వు ంచి గ రు మాటొరికి ఆత్మ త ప్తితో తిరిగిరావాలని దైవాన్ని ప్రార్థిస్తూ మాటాను,'' అన్నాడు.


వీరరాజు ఉత్సాహింగా శ్రీశైలానికి వెళ్ళే సిరికి, నిత్యానంద స్వావి ఆశ్రవు ం దగ్గర పేద్ద తీర్థంలామాది. ఆ జనసిందోహాన్ని చూసి సిరికి వీరరాజుకు వు హానందం కలిగింది. శిష్యులు అతని సివా చారాన్ని వివరంగా తెలు సు కుని, స్వావీ జీకి నివేదించారు. స్వావీ జీ అను గ్రహించారు. శిష్యులతో వీరరాజు, స్వావీ జీ వయాడే అంతరంగిక వు ందిరానికి వెళ్ళాడు.

స్వావీ జీని చూ స్తూనే వీరరాజు, ''ఆహా, ఏవి తేజస్సు! ఏవి వర్చస్సు!'' అను కుంటూ, అమితమైన భక్తితో ఆయు న పాదాల వు ందు వాలిపోయా డు.

''లే, వీరరాజూ! నీకు కొన్ని భవబంధాలు మన్నాయి. అవన్నీ వదిలిపోవాలంటే కొంత కాలం సాధన చెయ్యక తప్పదు. ఆ తర్వాత ను మ్మా కోరు కున్న పిరవూ ర్థం లభిస్తుంది. హిరిః ఓం తత్సత!'' అని ఆశీర్వదించారు గ రు మారు.

''ఆహా! నా గ రించి సిర్వజ్ఞులైన వీ కు అంతా తెలిసిపోయ్యింది. ఈ జన్మతో నాకు మో క్షాన్ని ప్రిసాదించండి,'' అంటూ వేడు కు న్నాడు వీరరాజు.

గ రు మావు ందహాసిం చేసి, ''అంతా నీ చేతు ల్లోనే వుంది, వీరరాజూ. నీలో వైరాగ్యం పేరగాలి. ఇదు గో, ఈ ప్రిసాదం భక్తితో కళ్ళ కద్దు కుని ఆరగించు,'' అంటూ స్వావీ జీ




గాలిలోకి చేర్చు చాపి, ఒక సెతాఫిలం అందు కుని, వీర్రాజు చేతు ల్లో ఉంచాడు.

వీర్రాజు ఉబ్బితబ్బిబ్బయ్యి పోయాడు. అను గ్రహ ఫలం ఆరగిస్తుంటే అతడిలో ఎన్నెన్నో సంకల్పాలు.

ఈ విధంగా-వీర్రాజు ఇల్లొదిలి, నిత్యానంద స్వామి ఆశ్రమం చేరి ఆరు నెలలు దాటింది. ఏవిధమైన సమాచారం తెలియక ఊరిజనం, అతణ్ణి గురించి తలా ఒకరకంగా చెప్పుకో వడం మొదలు పెట్టారు. హిమాలయాలకు వెళ్ళి తపస్సు చేసుకుంటున్నాడని కొందరూ, సన్యాసుల్లో కలిసిపోయాడని మరికొందరూ చెప్పుకోసాగారు. వీర్రాజు భార్యా, కొడుకూ, కూతురూ, ఆ గాలికబుర్లు వింటూ, లబో దిబోమని గోలపెడుతూ ఎలాగో రోజులు నెట్టుకొస్తున్నారు. సుబ్బరాజు ఆ కుటుంబానికి అండగా నిలబడి, వాళ్ళకు ధైర్యం చెబుతూ, ఏలోటూ రాకుండా జాగ్రత్తగా చూసుకుం టున్నాడు.

పరిస్థితి ఇలా ఉండగా ఒకరోజున వీర్రాజు నుండి రెండు ఉత్తరాలు వచ్చాయి. ఒకటి అతడి భార్యకు, మరొకటి సుబ్బరాజుకు: 'నేను శ్రీ శ్రీ శ్రీ నిత్యానంద స్వామి వారి ఆశ్రమంలో మకాం ఉన్నాను. పరమ పూజ్య గురుదేవులు భవబంధాలను తెంచుకోమని ఉపదేశించారు. ఇక్కడే పరమ ప్రశాంతంగా జీవించాలను కుంటున్నాను. నా భార్యా పిల్లలకు భుక్తికి లోటు లేకుండా ముగ్గురికీ మూడెకరాలూ, ఇల్లూ మాచి తక్కిన భూమి, తోట అమ్మేసి, ఆ సొమ్ముతో ఇక్కడ స్థిరపడి భక్తిసాధన చేసుకుంటాను. తగిన బేరం చూసి అమ్మకా నికి అన్నీ సిద్ధం చేస్తే, నేను వచ్చి, భూమి ని స్వాధీనం చేసి, తక్కిన వ్యవహారాలన్నీ చక్క బరిచి, తిరిగి వెళ్ళిపోతాను. ఈ విషయంలో నాకు, నా గురువుగారికే తప్ప ఎవరు ఏ విధంగా చెప్పినా ఎలాంటి ప్రయోజనం వుండదని గ్రహించగలరు!' అని వీర్రాజు ఆ ఉత్తరాల్లో రాశాడు.

ఉత్తరం చూసిన వీర్రాజు భార్యాపిల్లలు గోలగోల చేస్తూ పేర్రాజు ఇంటికి వెళ్ళారు. సుబ్బరాజు వాళ్ళను ఓదార్చి; నేను చెప్పినట్టుగా చెయ్యండి. మీ సమస్య పరిష్కారమవుతుం దని నచ్చ చెప్పాడు. తర్వాత పేర్రాజు రెండు ఉత్తరాలూ తీసుకుని, గ్రామాధికారి దగ్గరకు వెళ్ళాడు. అప్పటికే సుబ్బరాజు ఇదివరకే, వీర్రాజు విషయమంతా చెప్పివుంచాడు. ఇప్పుడు ఈ రెండు ఉత్తరాలూ చూసి గ్రామాధి కారి, సుబ్బరాజుతో క్షుణ్ణంగా చర్చించాడు.



నెల తిరక్కుండా వీర్రాజు ఉరు కులు పిరు గు ల వీు ద గ్రావూ నికి తిరిగి వచ్చాడు. తిన్నగా గ్రావూ ధికారి దగ్గరకు వెళ్ళి, ''అయ్యా! ఇంతటి అన్యాయు ం, వి త్రద్రోహిం లోకంలో ఎక్కడా మూడదు. నవ్మి నా ఆస్తిపాస్తులను, భార్యాబిడ్డలను తనకు అప్పగించి వెళితే, ఈ వి త్రద్రోహీూబ్రరాజు ఇంత పని చేస్తాడా? నా ఆస్తినంతా సొంతం చేసు కుని, నా భార్యా పిల్లల్ని దిక్కులేని వారిని చేసీ, ఇంట్లోంచి గెంటేసి వీధిపాలు చేస్తాడా? వెంటనే వాడిని పిలిచి విచారణ చెయ్యండి. తగిన విధంగా వాణ్ణి శిించి, నాకు న్యాయు ం జరిపించండి,'' అంటూ గొడవ చేశాడు.

గ్రావూ ధికారి చాలా ప్రశాంతంగా వీర్రాజు మొహంలోకి చూ స్తూ, ''ఇంతకూ నీకు జరి గిన అన్యాయు వే వి టి?ూబ్రరాజు వీు ద నీ అభియోగాలేమిటి?'' అని అడిగాడు.

''ఇంతకు వు ందేూబ్రరాజు చేసిన ద్రోహం గు రించి విన్నవించు కున్నాను. నేను గు రు వూ న్ని అన్వేషించడానికి బయు లు దేరు తూ, నా ఆస్తిపాస్తుల వ్యవహారాలు కొంత కాలం చూ సి పెట్టవు ని అడిగాను. ఇప్పుడా ద్రోహి నా ఆస్తి పాస్తులన్నిటినీ తన సొంతం చేసు కున్నాడు. వు రి ఇది అన్యాయు ం కాదా?'' అన్నాడు వీర్రాజు ఆవేశంగా.

''అది సరే. ఇంతకూ వీు గు రు వూ గారు, నీకు చేసిన ఉపదేశవు వి టి?'' అని అడి గాడు గ్రావూ ధికారి.

''భవబంధాలన్నీ పూ ర్తిగా వదిలించు కు న్నా, తిరుగు లేని మోక్ష సాధన మార్గం ఉప దేశిస్తావు న్నారు,'' అని చెప్పాడు వీర్రాజు.

''అయు తే, నీకున్న అసలు భవబంధా లేవు టి?'' అని ప్రశ్నించాడు గ్రావూ ధికారి నెమ్మదిగా.

''భవబంధాలంటే-భార్యాపిల్లలూ, బంధు వి త్రు లూ. ఆస్తులూ అప్పులూ, ఇలాంటి వన్నీ,'' అన్నాడు నసు గు తూ వీర్రాజు.

''నీలో వైరాగ్యం బలపడిందనీ, భవబంధా లను వదిలించు కుంటు న్నాననీ, నీ ఉత్తరాల్లో రాశావూ దటయ్యా. ఇక నీకు, 'నాది, నాకు' అంటూ ఏవు ంటు ంది చెప్పు? కను క న వ్మూ నీ గు రు వూ గారి దగ్గరకు తిరిగిపొ్ళు, ఆయు న చెప్పినట్లుగా భాగవతసేవ చేసు కుంటూ చక్కగా తరించు. మరింక వెళ్ళిరా!'' అన్నాడు గ్రావూ ధికారి.

''పని పూ ర్తికాకుండా తిరిగి రావద్దని వూ గు రు వూ గారు మరీమరీ చెప్పారు. నా ఆస్తి

నాకు దక్కకుండా, ఇక్కడ వుంచి కదలను," మొండిగా చెప్పాడు వీర్రాజు.

ఆ మాటలకు గ్రామాధికారి పెద్దగా నవ్వి, "నువ్వనే ఆ ఆస్తిపాస్తులు తనవేనంటూ సుబ్రాజు దగ్గర పక్కాగా పత్రాలున్నాయి. అతడికి ఇప్పుడే కబురు పెడతాను, సరా!" అన్నాడు.

"ఆపత్రాలన్నీ అతడు సృష్టించినవేనండి," అన్నాడు వీర్రాజు కోపంతో ఊగిపోతూ.

"నువ్వేవీ వద్దనుకుంటున్నావు. నీకెందుకీ గొడవలన్నీ?" అన్నాడు గ్రామాధికారి గంభీరంగా.

"వద్దనుకోవటమేమిటి? కావాలనే కదా వచ్చాను," అన్నాడు వీర్రాజు.

"ఏం కావాలని వచ్చావయ్యా, వీర్రాజూ? ఆస్తిపాస్తులా, భార్యాబిడ్డలా? లేక నీ గురువు, అయన చెప్పిన భాగవతసేవా? నీలో పిసరంత వైరాగ్యం కూడా కనిపించడంలేదు," అన్నాడు గ్రామాధికారి కాస్తకటువుగా.

అది వింటూనే వీర్రాజు ఆలోచనలో పడ్డాడు. గ్రామాధికారి అడిగినదాంట్లో తిరకాసు అతడికి అర్థమైంది.

"మహాప్రభూ! నేను చేసిన పొరబాటు, నాకిప్పుడు అర్థమవుతోంది. నన్ను మన్నించండి. నా కళ్ళు తెరుచుకున్నాయి!" అంటూ గ్రామాధికారి కాళ్ళమీద పడ్డాడు.

గ్రామాధికారి ప్రేమగా వీర్రాజును లేవదీసి, "సంతోషం, వీర్రాజూ! నీలో ఇలాంటి మార్పురావడం కోసమే నేనూ, సుబ్రాజూ ఈ నాటకమాడాం. నీ ఆస్తికీ, నీ కుటుంబానికీ చిన్నమెత్తు నష్టం కూడా లేదు, చూడు!" అంటూ అతణ్ణి లోపలి గదిలోకి తీసుకువెళ్ళాడు. అక్కడ సుబ్రాజూ, వీర్రాజు భార్యాపిల్లలూ ఆతతగా అతడికోసం ఎదురుచూస్తూ నిలబడివున్నారు.

సుబ్రాజు, వీర్రాజును కౌగలించుకుని, "నీకు అప్పుడే చెప్పబోయాను; కానీ వినేస్థితిలో లేవనిపించుకున్నాను. నీకు కావలసింది ఇచ్చేవాడు, నీకు గురువు కాగలడు తప్ప, నిన్ను వంచించేవాడు ఎన్నటికీ గురువు కాలేడు?" అన్నాడు చిన్నగా నవ్వుతూ.

వీర్రాజు సిగ్గుతో తలదించుకుని చేతులు జోడించాడు.



చందమామ క్విజ్ - 6

Co-sponsored by
Infosys FOUNDATION,
Bangalore

అన్నీ సరైన సమాధానాలు రాసిన ఒకరికి బహుమతి రూ. 250లు.*


ఈ క్విజ్‌లో అడిగే ప్రశ్నలన్నీ 2005 జనవరి–డిసెంబర్ మధ్య వెలువడిన చందమామ సంచికలలోని కథలు, శీర్షికల నుంచే ఉంటాయి. చదివినవి జ్ఞాపకం ఉంటే వీటన్నిటికీ సమాధానాలు వెంటనే స్ఫురిస్తాయి. లేకుంటే పన్నెండు సంచికలను పక్కన పెట్టుకుని తిరగేస్తే ఇట్టే తెలిసిపోతాయి. కనుగొనడం కూడా చాలా సరదాగా ఉంటుంది.

*సరైన సమాధానాలు రాసినవారు ఒకరికన్నా ఎక్కువ మంది ఉన్నట్టయితే బహుమతి మొత్తం డ్రా ద్వారా తీసిన ఐదుగురికి సమానంగా పంచబడుతుంది.

<u>మీరు చేయవలసిందేమంటే</u> : 1. సమాధానాలు రాయండి. 2. మీ పేరు, వయసు (16 ఏళ్ళలోపు ఉండాలి), పిన్‌కోడ్‌తో సహా పూర్తి చిరునామా రాయండి. 3. ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే పాల్గొనాలి. 4. చందాదారులైతే, ఆ నంబర్ రాయండి. 5. కవరు మీద చందమామ క్విజ్-6 అని రాసి, చందమామ పూర్తి చిరునామా రాసి మాకు పంపించండి. 6. జూలై నెలాఖరులోగా మీ ఎంట్రీ మాకు అందాలి. 7. సెప్టెంబర్ నెల సంచికలో ఫలితాలు వెలువడతాయి.

1. ''పితృ మీసాలకోసం అచంచలమైన విశ్వాసంతో, దృఢ నిర్ణయంతో ఎలా ప్రయత్నించావో ఇప్పుడూ అలాగే ప్రయత్నించు. తప్పక విజయం సాధించగలవు'' అన్న సాధు మహాత్ముని హితవును ఆచరణలో పెట్టి, తన కుమారుడికి గురువు ద్వారా విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకుణ్ణి చేసిన రాజెవరు? ఏ కథలో తారసపడతాడు?
2. ప్రపంచంలోకెల్లా అతిప్రాచీనమైన చర్మ శుద్ధీకరణ కేంద్రం మనదేశంలో ఎక్కడ ఉన్నది?
3. అక్బర్ ఏ ప్రాయంలో సింహాసనాన్ని అధిష్ఠించాడు?
4. దక్కను పీఠభూమిలోని అతి పొడవైన నది ఏది?
5. ప్రపంచ ఆహార దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
6. గజల జన్మస్థానం ఏది?
7. మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ముస్లిం ఎవరు?

8. ఈ చిత్రం ఏ కథలో చోటు చేసుకున్నది?





అమృతసిద్ధి

బ్రహ్మదత్తుడు కాశీరాజ్యాన్ని పాలించే కాలంలో, సామంతరాజైన చిరాయువు వద్ద నాగార్జునుడనే పేరుతో బోధిసత్వుడు ముఖ్యమంత్రిగా ఉండేవాడు.

నాగార్జునుడు దయాళువై, దానశీలుడూ అని పేరు గాంచాడు. అంతేకాదు, రసాయన శాస్త్రంలోనూ, ఓషధీజ్ఞానంలోనూ గొప్పనిధి. అతడు, రసాయనిక ప్రయోగంలో ఒక రహస్య యోగం కనిపెట్టి, తనకూ, రాజుకూ జరా మరణాలు లేకుండా చేసుకున్నాడు.

ఒకనాడు అతని కొడుకులలోకెల్లా తనకు ప్రేమాస్పదుడైన సామదేవుడు చనిపోవడం తటస్థించింది. కుమారుడి చావు నాగార్జునుడికి అంతులేని దుఃఖం కల్గించింది. సహజంగా కరుణాళువైన నాగార్జునుడు, "ఇకమీదట లోకంలో మరణమనేదే ఉండకూడదు. మరణం ద్వారా ఎవరూ శోకించకూడదు. అందుకు తగిన ఉపాయం కనిపెట్టాలి," అని ఆలోచించసాగాడు.

"రసాయనాలైతే అమిత వ్యయంతో కూడుకున్నవి. అందువల్ల సామాన్యులకు కూడా అందుబాటులో ఉండే మూలికలతోనే అమృతం తయారు చేయాలి. అప్పుడే ప్రజలందరూ కూడా శోకానికి లోను కాకుండా సుఖంగా ఉండగలరు," అని నాగార్జునుడు నిశ్చయించాడు.

నిశ్చయం ప్రకారం ఓషధుల సంపుటితో అమృతం తయారు చేయడానికి పూనుకున్నాడు. తనకున్న శాస్త్రపరిజ్ఞానాన్నంతటినీ వినియోగించి అనేక పరిశోధనలు చేశాడు. చాలావరకు ప్రక్రియలన్నీ పూర్తి అయినాయి. నాగార్జునుడి యత్నం చివరి ఘట్టానికి వచ్చింది. 'అమృతకల్పం' అనే మూలిక ఒక్కటి చేర్చాలి.

అంతలో, ఈ సంగతి దేవేంద్రుడికి తెలియవచ్చింది. వెంటనే దేవేంద్రుడు అశ్వినీదేవతలను పిలిచి, "మీరు ఇప్పుడే భూలోకానికి పోయి, ఎలాగైనా నాగార్జునుడు తలపెట్టిన



'అమృతయోగం' సిద్ధించకుండా చేయ్యా లి. సావు దాన బేధ దండోపాయ్యా లన్నిటినీ ప్రయో గించండి. తక్కిన పని నేను చూ స్తాను ,'' అన్నాడు .

అశ్వినీదేవతలు వూ ర్ధ రూ పాలతో భూ లో కానికి దిగి వచ్చి, నాగార్జు నుణ్ణి దర్శించి, కుశలప్రశ్నలు ప్రారంభించారు . ''వు ంత్రి షిూగవా, రాజ్యాలనే తల్లకిందు లు చేయు గల యు క్తులు తెలిసిన ఘనుడవైన నీకు తెలి యు ని విషియు ం లేదు . కాని ఇప్పుడు బ్రహ్మా సింకల్పానికే నిరోధం కల్గించడానికి సాహిసిస్తి న్నావూవూ నమూ ధర్మగతి అయ్యు న వు రణాన్ని న వ్యా, 'అవు తసిద్ధి' చేత ప్రతిబంధించి నట్లయ్యు తే, సి ష్టిపరిపాలనే తారు వూ రు మా తు ంది కదా? వూ నవుత్రు ఒక్కడూ చావకుండా మూటే, ఎన్ని లోకాలైనా సిరిపొగలవా? పైగా, దేవతలు చేయు వలసిన ఈ గొప్ప కార్యం వూ నవమాత్రుడవైన న వ్వే సాధించడానికి పై న కుంటే, దేవతలకూ, వూ నవులకూ వ్యత్యాసిం ఏదైనా మూటు ందా? ఇంతకూ నీ కొడు కు చనిపొయ్యా డనే దు :ఖంతోనే కదా ఇంత పని చేస్తి న్నావూ? నీ కువూ రు డు భూ లోకం వదిలినా, స్వర్గంలో సి ఖంగానే మున్నాడు ,'' అని ధర్మబోధ చేశారు .

ఈ వూ టలు నాగార్జు న డి వు నస్సుకు అంతగా త ప్తికలిగించలేదు . తను చేస్తి న్న పని తప్పా అవుతు ందా కాదా అన్న ఆలోచనలో వు నిగిపొయ్యా డు .

ఆ సమయంలోనే చిరాయు పుత్రుడైన జయ్యూను డి యు వరాజ్యాభిషకానికి ఘన మైన ఏర్పాట్లు జరిగినై.

ఈ లోపల, వ ద్ధబ్రాహ్మణ రూ పంలో భూ లోకానికి చేరు కున్న దేవేంద్రు డు జయ్ ూను ణ్ణిసివూ పించి, ఇలా అన్నాడు: ''నాగార్జు ను డు తయ్యా రు చేసిన రసాయ నికాలవనవల్ల నీ తండ్రికి జరావు రణాలే లేవుగదా! అటు వం టప్పుడు న వ్వా యు వరాజుగా వుండి పొవలసిందే కాని, నీకు రాజ్యార్హత ఎప్పటికీ కలగదు .''

ఆ వూ ట విన్న జయ్యూను డు విచారంతో కుంగిపొయ్యా డు . అప్పుడు ఆ వ ద్ధ బ్రాహ్మ ణు డు , ''నాయు నా, ఈపాటిదానికే ఖేదపడకు. నీ కోరిక నెరవేరడానికి సులువైన ఉపాయ వు న్నది. రోజూ భోజనం వు ందు , ఎవరేవి అడిగినా లేదనకుండా ఇవ్వడం నాగార్జు ను డికి వూ వూ లు . రేపు నువ్వు ఆ వేళకు వెళ్ళి, ఏవూ త్రం జంకకుండా, ''నాకు నీ తల కావాలి!'' అని అడు గు . తరవాత ఏం జరు గు

తుందో నువ్వే చూద్దువుగాని,'' అని వునస్సు కు నచ్చేటట్టు నూరిపోశాడు.

రాజ్యకాంక్షతో మన్న జయ్యూసను డు వు ర్నాడు భోజనాలవేళ నాగార్జునుడి వద్దకు వెళ్ళి, సిరిగ్గా వ ద్ధుడు చెప్పినట్టే కోరాడు. నాగార్జు నుడు కొంచెవు న్నా సంశయి ంచకుండా, తన కత్తి జయ్యూసను డి చేతికిచ్చి, ''నాయు నా! తల తెగ్గొట్టి తీసు కో! భయు పడకు,'' అన్నాడు. రసాయు న ప్రభావం వల్ల నాగార్జు ను డి శరీరం వజ్రకాయు వై్ ఉండడం వల్ల జయ్యూసను డు ఎన్నిసార్ల నరికినా, కత్తి తూ లు తూ మూది గాని, నాగార్జుడి తలవూ త్రం తెగలేదు!

ఈ సివూ చారం ఒక్కత టిలో రాజుకు తెలిసి, ఆయన ఆత్రంతో పరుగెత్తి వచ్చాడు. కొడు కు చేస్తున్న పనికి విచారించి, వానిని వారింపిబోయూ డు.

అప్పుడు నాగార్జు ను డు, ''వు హారాజా, యు వరాజు కోరిన కోరికకు పై ర్యాపిరాలు అన్నీ నాకు తెలు స్తు. అతడు నివు త్తవూ త్రు డు కను క అతడిని ఆటంక పిరచవద్దు. ఇప్పటి వరకూ గతజన్మలలో నేను తొంభైతొవ్మిది సార్లు, లేదనకుండా నా తల కొట్టి ఇచ్చివూ న్నాను. ఇది నూరవది. ఈ కొంచెంలో వెనుకంజ వేశానని అపకీర్తి రాకుండా వూ టదక్కించ వలసిన భారం వీ పైవున్నది,'' అంటూ అఖరిసారిగా భక్తితో రాజును ఆలింగనం చేసు కున్నాడు.

తరవాత తన వద్దను న్న వూ లికలలో ఒకటి తీసి, కత్తికిరాసి, జయ్యూసను డితో, ''ఇప్పుడు కొట్టు నాయు నా,'' అన్నాడు.

జయ్యూసను డు ఈసారి కత్తితో నరకగానే, నాగార్జు ను డి తల కాడను ంచి వై డిన కవు లం లాగా కిందపిడింది!

ఆ ద శ్యం చూ డలేక, రాజు కూడా ప్రాణ త్యాగం చేయు డానికి సిద్ధవు య్యూ డు.

అప్పుడు, కింద పిడిన నాగార్జు ను డి మొండితల, ''రాజా, విచారించకు! ఎన్ని జన్మలకైనా నీ తోనే వుంటాను,'' అంటూ ప్రాణం విడిచింది.

రాజు పూర్తి విరాగి అయ్యాడు. వెంటనే కొడు క్కు పట్టాభిషేకం చేసి, తను తపస్సు చేసు కోడానికి అడవులకు వెళ్ళిపోయాడు.

ఈ విధంగా జయ్యూసను డికి రాజ్యం లభిం చింది. దేవేంద్రు డి వ్యూహం నెరవేరింది.






రామాయణం

''రాముణ్ణి అడవులకు పంపి భరతుడికి రాజ్యాభిషేకం జరిగే ఉపాయం నేను చెబు తాను విను. విని నేను చెప్పినట్టు నడుచుకో. ఒకప్పుడు దేవాసుర యుద్ధంలో ఇంద్రుడికి నీ భర్త సహాయం వెళ్ళాడు. ఆయన వెంట నీవు వెళ్ళావు. దండకారణ్యాలలో మత్స్య ధ్వజుడేలే వైజయంతం వద్ద శంబరుడనే మహా బలశాలి అయిన అసురుడితో నీ భర్త గొప్పగా యుద్ధంచేసి గాయపడి మూర్ఛ ల్లాడు. అప్పుడాయనను నీమారు ధరంగం నుంచి దూరంగా తీసుకుపోయి, ఆయన ప్రాణాలు కాపాడావూ సప్పిహ తెలిసినాక ఆయన నీ సేవకు సంతోషించి, నీకు రెండు వరాలిచ్చాడు. కాని వాటిని నీమాతరవాత కోరుకుంటానన్నామూఆ సింఘటన జ్ఞాపికం ఉన్నదికదా. చూశావా? ఇప్పుడా రెండు వరాలూ కోరుకునే సమయం వచ్చింది. రాముణ్ణి పద్నాలుగేళ్ళు అడవులకు పంపి మనీ, భరతుడికి పట్టాభిషేకం చెయ్యమనీ నీ విప్పుడు నీ భర్తను కోరు!'' అని మంథర కైకేయికి హితమచెప్పింది.

కైకేయి, పాపం, సహజంగా మంచి స్వభావం కలదేగాని, మంథర చేసిన బోధనతో ఆమె మనస్సు పెడదారి పడింది. ఆ మంథర తన తలలో ఒక చెడ్డ భావం ప్రవేశపెట్టడంతో బాటు ఆ ఆలోచన సానుకూలమయ్యే ఉపాయం కూడా చెప్పింది.

కైకేయి మంథరను, ''నిజంగా నీ వెంత తెలివిగల దానవే! నా వేలు నీమాకోరినట్టుగా మరెవరూ కోరరు గదా!'' అని ప్రశంసించింది. ఆవె మంథరసలహాతో తన నగలన్నీ తీసివేసి, చిరిగిన కోక ఒకటి చుట్టుకుని, కోపగృహానికి వెళ్ళి, కటిక నేల మీద అలిగిన దానిలాగా పడుకున్నది.



''నీ భర్త నిన్ను చూడువచ్చినప్పుడు కంటికీ వుంటికీ ఏకధారగా ఏడు మానీ కోపింగాని, నీ శోకంగాని రాజు కొంచెమైనా భరించలేడు. వాటిని పోగొట్టటానికి అయు న తన ప్రాణాల నైనా ఇస్తాడు. నేను చెప్పిన రెండు వరాలూ ఇచ్చినదాకా నీవు వెు త్తబడకు! నీకు వ జ్రా లూ, వూ ణిక్యాలూ , వు త్యాలూ , బంగారవూ ఇస్తానంటాడు . అక్కర్లేదని బెట్టు చెయ్యి. బాగా ఆలోచించు కో, భరతు డు పిధ్నాలు గేళ్ళ రాజ్యపాలన చేసినాక అతన్ని ఎవరూ రాజ్యాధికారం నుంచి కదిలించలేరు ,'' అన్నది వు ంథర.


''ఆ శంబరాసురుడి కన్న నీ కెక్కువ తంత్రాలు తెలు సు గదే!'' అని కైకేయి వు ంథ రను మెచ్చుకున్నది. తన భర్త తనకు వరాలి వ్వని పి ంలో చచ్చిపోవటానికి కూడా అమె నిశ్చయిం చు కున్నది.

దశరథు ఢు రావు పిట్టాభిషేక యు త్నాల కాజ్ఞ ఇచ్చి, ఈ శు భవార్త కైకేయికి తానే స్వయు ంగా తెలిపే ఉద్దేశంతో కైకేయి శయు న గ హానికి వచ్చి, అక్కడ ఆమె లేకపోవటం చూసి ఆశ్చర్యపడి, ''కైకేయీ, ఎక్కడు న్నావు?'' అని పిలిచాడు. జవాబు లేదు. అయు న అంతఃపుర ద్వారం దగ్గిరికి వచ్చి అక్కడి ద్వార పాలికను, ''కైకేయి ఎక్కడ?'' అని అడిగాడు.

ద్వారపాలిక భయు ంతో చేతు లు జోడించి, ''ప్రభూ, వారు కోపగ హంలో ఉన్నారు,'' అని చెప్పింది.

దశరథు డు కలవరపడు తూ కోపగ హానికి వెళ్ళి, అక్కడ నేలపై పడుకుని ఉన్న కైకేయిని చూశాడు. ల వరహాల విలు వచేసే వు త్యాల హారాలూ, ఇతర ఆభరణాలూ నేలపై చెల్లా చెదరుగా పడి ఉండి, ఆకాశంలో నక్షత్రాల లాగా మెరుస్తున్నాయి. దశరథుడు కైకేయిని సివీ పించి ఎంతో ప్రేమతో ఆమెను బుజ్జ గిస్తూ, ''దేవీ, నీ కెందుకిలా కోపం వచ్చింది? ఎవరివీ ద? ఎవరన్నా నిన్ను తిట్టారా? అవమా నించారా? ఒంట్లో సరిగా లేదా? వైద్యులను పిలిపించనా? ఎందు కేడు స్తావు? ఊరు కో! కావాలంటే నీ ఇష్టం వచ్చిన వాళ్ళను దండి స్తాను! నిర్దోషు ల్నా సిరే! నీ కోసం ఏ దరిద్రు ణ్ణి అయి నా ధనికుణ్ణి చేస్తాను. నీకు నాతోబాటు వు గిలిన వారంతా విధేయు లైఉండగా ఈ దు ఃఖం దేనికి? నీ కోరిక ఏమిటో చెప్పు; నా ప్రాణాలు ఒడ్డి అయి నా సిరే, ఆ కోరిక తీరు స్తాను! లే, కైకేయీ, లే!'' అన్నాడు.

ఈ మాటలు విని కైకేయి, ''నా కెవరూ అపకారం చెయ్యలేదు, అవమానమూ చెయ్య




లేదు . నా కొక కోరిక ఉన్నది. దానిని వీ ర తీర్చ స్తానని ప్రవూ ణం చేసుటట్టయి తే చెబ తాను ," అన్నది.

దశరథు డీ వూ టలకు చిరు నవ్వు నవ్వి, కైకేయి జుట్టు చేతితో నివు రు తూ , తన ప్రాణంతో సమానమైన రాముడిపైన ఒట్టు పేట్టు కుని, ఆవె కోరిక తీర్చటానికి ప్రవూ ణం చేశాడు .

అప్పుడు కైకేయి దశరథుడికి శంబరా సు ర డితో జరిగిన యుద్ధాన్నీ, మూర్ఛితుడై ఉన్న సివు యు ంలో తాను ఆయు నను ర ంచి వూ రంగా తీసు కుపోయి పిరిచర్యలు చేసీన విషియూ న్నీ, ఆ సమయంలో ఆయన రెండు వరాలిస్తాను కోరవు ంటే తాను తరవాత కోర కుంటానన్న సింగతీ జ్ఞాపికం చేసీంది. తరవాత ఆ వరాలు రెండూ బయట పెట్టింది: రావు డికి జరగబోతు న్న పిట్టాభిషకాన్ని భరతు డికి చెయ్యాలి, రావు డు నారబట్ట లనూ , క ష్ణాజినాన్నీ, జడలనూ , వు నివే షాన్నీ ధరించి పిధ్నాలు గేళ్ళ దండకారణ్యంలో నివసీంచాలి!

ఈ వూ టలు వింటు ంటే దశరథు డి కేదో భయు ం పిట్టుకొచ్చింది, స్ప హ తప్పినట్ట యి ంది. కాళ్ళూ , చేతు లూ వణికాయి . బాధతో నిట్టూర్పులు విడు స్తూ, ఆయు న కైకేయిని నానాతిట్లూ తిట్టాడు .

''నీవూరాజకువూర్తె వను కుని తెచ్చి ఇంట్లో పేట్టు కున్నాను . కాని నీవుఒషిం కక్కే పావు వూనిన్ను తల్లిగా చూ స్తు కుంటాడు గదా, ఆ రావు డికి ఇంత ద్రోహం ఎలా తల పేట్టావూ? నేను నీకేం ద్రోహం చేశాను ? ఏ వు హాపాతకం చేశాడని రావు ణ్ణి అడవికి పింపిను ? నా ప్రాణాలనైనా వదలగలను గాని రావు ణ్ణి చూ డకుండా బతకలేనే! ఈ దిక్కు వూ లిన ఆలోచన వూ ను కో! నీ కాళ్ళ పిట్టు కుంటాను , నన్ను కరు ణించి ఈ వరం అడ గకు. భరతుడంటే నాకు ప్రేమ లేదేమోనని పిరీ చెయ్యటానికి ఇలా అని ఉంటావు. రావు డు చేసీనాటువలో నూ రోవంతు కూడా భరతు డు నీకు చెయ్యలేదు. నీకు రాముడి కంటె భరతుడెక్కువ అంటే నేను నమ్మను. నీ వూ టలతో నన్ను చాలా బాధ పేట్టావూ చూ డూ , నేను వు సిలివాణ్ణి. కాటికి కాళ్ళ చాచు కొని ఉన్నాను . కావలిస్తే భూ వు ండల వు ంతా తీసు కో. కాని రావు డిపైవూ త్రం ఆగ్రహించకు. నీకు చేతు లు జోడించి నవు స్కారం చేస్తాను ,'' అని కైకేయిని దశరథు డు ఎంతోటుమిషేడు కున్నాడు .



దశరథుడు ఇలా దిగజారిపోతున్న కొద్దీ కైకేయికి ఆగ్రహం రెచ్చింది. మొదట వరాలిస్తాననీ, కోరిక తీరుస్తాననీ ప్రమాణాలు చేసి ఇప్పుడు దశరథుడు బేలగా మాట్లాడటం రాజకులానికే కళంకమని ఆమె అన్నది. తన వరాలను ఉపసంహరించుకోననీ, రాముడి పట్టాభిషేకం జరిగే పక్షంలో తాను చచ్చిపోతాననీ అన్నది.

దశరథుడు మానసిక వేదనతో దహించుకుపోయాడు. ఎటువంటి విషమ పరిస్థితి! "నాయనా, అడవికి పోరా!" అని రాముడితో ఎలా చెప్పటం? కైకేయి కోరిక ప్రకారం రామ పట్టాభిషేకం మానేస్తే ఇతర రాజులంతా, "పట్టాభిషేకం చాలా బాగా చేశారే?" అని హేళన చెయ్యరూ? కౌసల్య ముఖం ఎలా చూడటం? అమ్మ తనలో తాను దుఃఖించాడు, కైకేయిని తిట్టాడు, బతిమాలాడు, మధ్య మధ్య మూర్ఛపోయాడు. ఆ రాత్రి ఆయనకు భయంకరమైన కాలరాత్రి లాగా గడిచి తెల్లవారింది.

వసిష్ఠుడు తన శిష్యులతో సహా రాచనగరుకు వచ్చి, దశరథుడి అంతఃపుర వాకిలి దగ్గిర సుమంత్రుడెదురుకాగా, తాను వచ్చిన సంగతి రాజుగారికి చెప్పమన్నాడు. పట్టాభిషేకం ఏర్పాట్లన్నీ పూర్తి అయ్యాయనీ, రాజుగారు కదిలిరావటమే వ్యవధి అనీ వసిష్ఠుడు చెప్పగా సుమంత్రుడు స్వేచ్ఛగా అంతఃపురం ప్రవేశించాడు.

సుమంత్రుడు వృద్ధుడు కావటంచేతా, రాజుగారికి ఆబాల్యమిత్రుడు గనకా, ఆయనను ఎవరూ అడ్డరు. ఆయన తిన్నగా రాజుగారున్న చోటికి వెళ్ళి, రాజుగారి మనస్థితి ఊహించక, ఆయన నిద్రపోతున్నాడనుకుని, "మహారాజా, లేవండి. సూర్యోదయం కూడా అయింది. రామ పట్టాభిషేకం జరిపించటానికి అందరూ తమ రాక కోసం చాలా ఆతురతగా ఎదురు చూస్తున్నారు," అని చెప్పాడు.

దశరథుడు శోకంతో వాచి ఎర్రగా ఉన్న కళ్ళతో సుమంత్రుణ్ణి చూసి, "సుమంత్రా, నన్ను నీ మాటలతో ఇంకా ఎందుకు దుఃఖపెడతావు?" అన్నాడు.

దశరథుడు దుఃఖంలో ఉన్నాడని తెలియగానే సుమంత్రుడు చేతులు జోడించి, రెండడుగులు వెనక్కు వేశాడు. దశరథుడు సుమంత్రుడితో మాట్లాడేస్థితిలో లేనందున కైకేయి, "సుమంత్రుడా, తెల్లవార్లూ మహారాజుకు రామ పట్టాభిషేకమన్న ఆనందంతో నిద్రలేదు. ఇప్పుడే కాస్త కునుకు పట్టింది.


నీమావెళ్ళి రావు ణ్ణి పీలు చు కురా. ఇదే రాజుగారి ఆజ్ఞ అను కో,'' అన్నది.

''రావు ధు ఇక్కడికి వచ్చి పిట్టాభిషకం చేసి కుంటాడు కాబోలు!'' అను కుంట్రూ సి వు ంత్రు ధు అక్కడి ను ంచి కదిలాడు. నగరవు ంతా ఉత్సవంలాగా కోలాహలంగా ఉన్నది. రాజసిభ జనంతో కిక్కిరిసీ ఉన్నది. రాజులందరూ కాను కలు తెచ్చారు. వారు తవు లోతావు, ''రాజుగారు కనిపీంచరు. వు నం వచ్చినసంగతి వారికెలా తెలియడం?'' అను కుంటు న్నారు. సి వు ంత్రు ధు వు ర్యా దగా వారిని పిలకరించి, ''తావు ంతా వచ్చిన సింగతి నేను వు హారాజు గారికి తెలియు జేస్తాను. వారి దగ్గరికి రావు ణ్ణి తీసి కు పొతు న్నాను,'' అని చెప్పాడు.

అయి న వు శ్రీ వెనక్కు తిరిగి దశరథు డి అంతఃపురానికి వెళ్ళి, దశరథుడు పడుకుని ఉన్న చోటికిచేరి, ''వు హారాజా, విజయీ భవ. రాత్రిగడిచి, తెల్లవారి, సూ ర్యోదయు ంకూడా అయ్యి ంది. వీ కోసం బ్రాహ్మణు లూ, గురు వు లూ, పిట్టణంలోని పేద్దలూ ఎదు రు చూ స్తున్నారు. నిద్రవే లు కుని జరగవలసీన కర్మకాండ జరిపీంచండి,'' అన్నాడు.

''రావు ణ్ణి తీసి కు రవు ్మని కైకేయి నీతో చెప్పెనే? తీసి కురాకుండా ఎంధు కు వచ్చావు? ఆమె ఆజ్ఞ నా ఆజ్ఞకాదా? నేను నిద్రపోవటం లేదు. వే లు కునే ఉన్నాను. వేగిరం రావు ణ్ణి తీసి కురా!'' అన్నాడు దశరథు ధు.

సి వు ంత్రు ధు చిత్తమని చెప్పి, రాజుకు నవు స్కారంచేసి, ''ఏదో గొప్ప ఏర్పాటే జరగ



బోతు న్నది!'' అని తనలో తాను సంతోషిపిఢ తూ, రాజవీధి వెంట జనం ఉత్సాహంగా పిట్టాభిషకం గు రించి అను కునే వూ టలు వింటూ రావు ఢు ండే నగరు కు రథం తోలుకుని వచ్చాఢు. అక్కడ జనం గు ంపిలు గు ంపిలు గా చేరి ఉన్నారు. రావు డి అంతఃపురం చు ట్టూ ఏను గు లూ, గు ర్రాలూ, సైనికులూ, వు ంత్రు లూ కిటకిట లాఢు తు న్నారు. సి వు ంత్రు ఢు వారి నందరినీ తోసుకుంటూ వెళ్ళి, రావు ఢు ండే ఏడంతస్తులవే డ ప్రవేశించాఢు. తాను వచ్చినట్టు రావు డికి కబు రు పింపీ, అతని అను వు తితో రావు ఢు ండే చోటికి వెళ్ళాడు.

రావు ఢు చక్కగా అలంకరించు కుని బంగారు చక్కీపైకూచు ని ఉన్నాఢు. సెత పిక్కనే నిలబడి వింజావు ర వీస్తున్నది. సి వు ంత్రు ఢు అతన్ని సిఫీ పించి, నవు స్కరించి, ''తండ్రిగారు కైకేయి అంతఃపురంలో ఉన్నారు. నిన్ను చూ డాలంటు న్నారు,'' అని చెప్పాఢు. ఈ వూ టలు విని రావు ఢు ఆనందంతో పొంగిపొయ్యా ఢు. అతను సెతను లోపలికి పింపీ, పిట్టాభిషకానికి చేసీన అలంకారాలన్నిటితోనూ సి వు ంత్రు డి వెంట బయ్యు లు దేరాఢు.

రావు ఢు పిటితోలు పిరిచిన రథం ఎక్కి కూచోగానే, లక్ష్మణు ఢు కూడా వెనకగా ఎక్కి, ఒక చేత్తో అన్నగారికి ఛత్రం పట్టి, రెండవ చేత్తో చావు రం వీచాఢు.

రావు డి వెనకగా గుర్రాలూ, ఏనుగులూ ఎక్కిన రౌతు లూ, కోలాహలంగా వేలకొద్దీ జనవ్యూ నడిచారు.

రావు డి రథం దశరథు డి నగరు ప్రవేశించి, వ్యూ ఢు ప్రాకారాలు దాటి నిలిచి పొయ్యు ంది. తన వెంట వచ్చిన బలగవయా, ప్రజలూ అక్కడ నిలిచిపోగా, రావు ఢు కాలినడకను వు రి రెండు ప్రాకారాలు దాటి దశరథు డి అంతఃపురం ప్రవేశించాఢు.

ఒక అందమైన ఆసనంపైన దశరథుడూ, కైకేయీ కూచు ని ఉన్నారు. రావు ఢు తండ్రి కాళ్ళకూ, తరవాత కైకేయి కాళ్ళకూ నమస్కరించాఢు. ''రావూ,'' అంటూ ఏదో చెప్పబోయి, దశరథు ఢు గొంతు పేగలక, కళ్ళ వ్యూ త పిడి, కన్నీరు కారు స్తూ దు ఃఖంతో వివశు డయ్యా ఢు.





దొరలు-దొంగలు

ఒక ఊళ్ళో భూషయ్య అనే భూస్వామికి విరూపాక్షుడనే పెళ్ళీడు వచ్చిన కొడుకు ఉండేవాడు. అతను రాత్రివేళ తమ ఇంటి వెనక రావిచెట్టు కింద నిద్రపోయే వాడు. తెల్లవారి లేస్తూనే చెట్టు మీది పక్షులను చూసి ఆనందించేవాడు. ఒకరోజు ఉదయం విరూపాక్షుడు నిద్ర లేస్తూనే చెట్టుకేసి చూసి, కెవ్వున అరిచి, స్పృహ తప్పి పడిపోయాడు. ఆ కేకకు భూషయ్య ఇంట్లో నుంచి వచ్చి, కట్టెలా పడిఉన్న కొడుకును నౌకర్ల చేత ఇంట్లోకి చేర్పించాడు.

కొద్దిసేపటికి విరూపాక్షుడికి స్పృహవచ్చింది గాని అతను పిచ్చిచూపులు చూస్తూ, మతి తప్పినవాడిలా మాట్లాడ సాగాడు. విరూపాక్షుడి స్థితిచూసి భూషయ్య కంగారు పడటానికి మరో కారణం ఏమంటే, ఆ రోజే ఎవరో అతన్ని పెళ్ళిచూపులు చూడవస్తున్నారు. భూషయ్య వాళ్ళకు ఒకవారం తరవాత రమ్మని కబురు చేసి, పక్కింటి వైద్యుడు కరటయ్యను పిలిపించాడు.

కరటయ్య పిల్లవాణ్ణి పరీక్షించి, "అనారోగ్యం ఏమీ లేదు, ఏ పిశాచమో పట్టుకున్నదేమో? లేక ఏ దయ్యాన్నో, భూతాన్నో చూసి దడుచుకున్నాడో? మన ఊరికి కొత్తగా వచ్చిన సాధువును చూద్దాం పదండి" అన్నాడు భూషయ్యతో.

ఇద్దరూ మఠానికి వెళ్ళారు. ఆ సమయానికి దయ్యంపట్టినవాడొకడు సాధువు చుట్టూ గిరికీలు కొడుతున్నాడు. సాధువు వాణ్ణి తన చేతిబెత్తంతో తల మీద మూడు సార్లు తాటించాడు. వెంటనే దయ్యం దిగిపోయింది. భూషయ్యకు సాధువు మీద గురి కుదిరి, ఆయనకు తాను వచ్చినపని చెప్పాడు.

సాధువు అంతావిని కళ్ళుమూసుకుని తెరిచి, "నీ కొడుక్కు ఏ దయ్యమూ, భూతమూ పట్టలేదు. ఎవరో గిట్టనివాళ్ళ చేతబడి చేయించారు. మీ ఊళ్ళో ఎంత మంది మంత్రగాళ్ళున్నారు?" అని అడిగాడు.

"ఇద్దరే, స్వామీ! శరభయ్య, సాంబయ్య!" అన్నాడు భూషయ్య.



''వారిలో ఒకరు ఈ పని చేసి ఉండాలి. నీ కొడుక్కు చికిత్స చెయ్యమని ఇద్దర్నీ అడుగు. ఎవరు వైద్యం చెయ్యటానికి ఒప్పుకుంటే వాడిచేరు నాకు వచ్చి చెప్పు,'' అన్నాడు సాధువు.

భూషయ్య, కరటయ్య ఇంటికి తిరిగి వచ్చి, భూతవైద్యులిద్దరినీ పిలిపించారు. శరభయ్య వివ్వాణ్ణి చూడగానే పెదవి విరిచి, ''ఈ చికిత్స నా వల్ల కాదు, నాకంత శక్తి లేదు,'' అన్నాడు. అతను వెళ్ళాక సాంబయ్య, ''నేను చికిత్స చేస్తాను. ఇది ఎవడి పనో, ఈ రాత్రి అంజనం వేసి నేను కనుక్కుంటాను. శరభయ్య డబ్బుకు గడ్డి తింటాడు. ఈ పాడు పని వాడిదే అని నా అనుమానం. అందుకే తన వల్ల కాదని చెప్పి, చల్లగా జారుకున్నాడు. ఈ దెబ్బతో వాడి అంతు తేల్చుతాను,'' అన్నాడు.

సాంబయ్యను పంపించి, భూషయ్య సాధువు వద్దకు వెళ్ళి, చికిత్స చెయ్యటానికి సాంబయ్య ఒప్పుకోవటమే గాక, ఇది శరభయ్య పనే అని శంకిస్తున్నట్టు కూడా తెలిపాడు.

సాధువు మాటల అడ్డంగాతిప్పి, ''నువ్వు శరభయ్యనే శంకిస్తున్నావుగాని నా దివ్య దృష్టితో చూస్తే నీ కొడుక్కు చేతబడి చేసినది సాంబయ్యే అని తెలిసిపోతున్నది. ఈ రాత్రికి అంజనం వేసే సాకుతో నీ కొడుకు ప్రాణాలు తీసే ప్రయత్నం చెయ్యబోతాడు. నా మాట విని, నీ కొడుకును దక్కించుకో!'' అన్నాడు.

అందుకు ఏం చెయ్యాలో భూషయ్య సాధువువల్ల తెలుసుకున్నాడు. ఆ రాత్రి భూషయ్య, పక్కింటి వైద్యుడు కరటయ్య, మరో ఇద్దరు మనుషులూ సాంబయ్య ఇంటి వెనకవైపు వెళ్ళి, నక్కి పెరటిలో కూర్చున్నారు.

అర్ధరాత్రి దాటాక సాంబయ్య నట్టింట ముగ్గులు వేసి, ముగ్గుల మధ్య చచ్చిన పామును తెచ్చి చుట్టగా చుట్టిపెట్టి, దాని మీద ఒక పుర్రెను ఉంచి, పుర్రె పైన ఒక నిమ్మకాయను నిలబెట్టాడు. తరవాత ఇల్లంతా కమ్ముకునేటట్టు ధూపంవేసి, తన వేలు కోసుకుని, తనరక్తంతోపుర్రెకు బొట్లు పెట్టాడు. ఇది పూర్తి అయ్యాక సాంబయ్య ముగ్గు ముందు కూర్చోబోతూ ఉండగా, దాగి ఉన్న నలుగురు మనుషులూ లోపలికి జొరబడి, సాంబయ్యను కట్టేసి, చావబాది, సాధువు దగ్గిరికి లాక్కువెళ్ళారు.

చేసినతప్పు ఒప్పుకోమని వాళ్ళు నిర్బంధం చేసేసరికి సాంబయ్య, ''మహా ప్రభో! దేవుడి

తోదు , నే నేమీ చెయ్యలేదు. ఈ పాపిష్ఠి ప్రయోగం ఎవరు చేశారో కూడా నాకు తెలీదు . అది తెలుసుకునేందుకే అంజనం వెయ్య బోతూ ఉండగా వీళ్ళు నన్ను చావగొట్టి లాక్కొచ్చారు ,'' అని ఏడ్చాడు .

భూషయ్య మనుషులు సాంబయ్యను మళ్ళీ కొట్టబోతూ ఉండగా, ''ఆగండి!'' అంటూ శరభయ్య విరూపుణ్ణి వెంటబెట్టుకుని అక్కడికి వచ్చి, ''కొట్టవలసింది సాంబయ్యను కాదు , నిజంగా చేతబడి చేసి, సాధువు వేషంలో ఉన్న ఈ ఘోర క్షుద్ర మంత్రగాణ్ణి! దుర్మార్గం చేసింది చాలక, అందులో నన్నూ, సాంబయ్యనూ ఇరికించాలని చూశాడు ,'' అన్నాడు . సాధువు మెల్లిగా జారుకోబోయాడు . కాని శరభయ్యా, విరూపుడూ వాణ్ణి పట్టుకుని, నాలుగు తగిలించారు .


వాడు మొర్రోమంటూ, ''అయ్యా, బుద్ధి గడ్డితిని ఆ పాడు పని చేసింది నేనే గాని, నా చేత ఆ పని చేయించిన పెద్దమనిషి ఇక్కడే ఉన్నాడు ,'' అని కరటయ్యను చూపించాడు .

కరటయ్య మొహం నల్లగా అయింది. భూషయ్య అతని కేసి అసహ్యంగా చూస్తూ, ''ఇదంతా చివరకు నీ పనా? ఎందుకు చేయించావు దనష్టిముగుని?'' అని అడిగాడు .

ఆ ప్రశ్నకు విరూపుడు సమాధానం చెబుతూ ఇలా అన్నాడు :

''కరటయ్య పిసినిగొట్టుతనం అందరికీ తెలిసినదే. తన ఒక్క కూతురినీ నాకియ్యాలనుకున్నాడు . పెళ్ళి అన్నాక చాలా ఖర్చు అవుతుంది. దమ్మిడీ ఖర్చు కాకుండా నన్ను అల్లుణ్ణి చేసుకోవటానికి ఈ సాధువు చేత ప్రయోగం చేయించాడు . నేను పిచ్చివాణ్ణి అంటే సంబంధాలు రావు. దమ్మిడీ ఖర్చు కాకుండా నాకూ, తన కూతురికీ పెళ్ళి చేసి, తరవాత నన్ను మామూలు మనిషి చేసుకుందామని కరటయ్య దురాశపడ్డాడు . నాకు మతిపోయింది చెట్టు మీద కనిపించిన దిష్టిబొమ్మను చూసి! శరభయ్య ధర్మమా అంటూ నేను మళ్ళీ మామూలు మనిషిని అయ్యాను .''

కరటయ్య తాను చేసిన పనికి సిగ్గుతో తల వంచుకున్నాడు . ఈ అవమానంతో అతనికి బుద్ధి వచ్చింది. తరవాత పెట్టవలసిన ఖర్చేదో పెట్టి కరటయ్య తన కూతుర్ని విరూపుడికే ఇచ్చి వైభవంగా పెళ్ళిచేశాడు.



అదే గనక ఉంటే....


షనీ పాటూ లేకుండా పొద్దస్తివూ నం అల్లరి చిల్లరగా తిరిగే రంగడూ , గంగడూ గాయ్పు పిడ్డ ఒక పెద్దమనిషిని చేతుల మీద మోసుకుని వైద్యుడి వద్దకు వచ్చారు. వైద్యుడు ఆయన గాయూ న్ని శుభ్రం చేసి మందువేసి కట్టుకట్టి నాడిపరీక్ష చేస్తూ, ''ఈయనకు గాయమెలా తగిలింది?'' అని అడిగాడు .

''రెండు పొట్టేళ్ళు ఢీకొంటుంటే ఎర్రపొట్టేలు గెలుస్తుందని నేనూ, నల్లపొట్టేలు గెలుస్తుందని గంగడూ పందెం కాశాం. దాంతో మామధ్య గొడవ పెరిగి కొట్టుకునే స్థితివచ్చింది. ఆ సమయంలో దారిన వెళుతూన్న కనకయ్య అనే ఈ పెద్దమనిషి మా తగవు తీర్చడానికి ''ఆగండి, ఆగండి!'' అంటూ వూ వు ధ్యకు జొరబడ్డాడు . నేను గంగడి వీు దికి విసీరిన రాళ్ళు , ఈయు న తలకు తగలడంతో గాయ్పు పిడ్డాడు ,'' అన్నాడు రంగడు .


''కనకయ్య మెదడుకు దెబ్బ తగల్లేదు కదా?'' అని అడిగాడు గంగడు ఆదుర్దాగా.

''అలాంటి ప్రవూ దం ఏదీ లేదు . అయ్తి నా, అదే గనక ఉంటే వీు స్వభావం తెలిసె ఆయు న వీు మధ్యకు వచ్చేవాడు కాదు కదా! పైదెబ్బే, నెత్తురు చూసిన భయంతో స్పృహకోల్పోయాడు. అంతే,'' అన్నాడు వైద్యుడు చిన్నగా నవ్వుతూ.





6
చిత్రాలు: గాంధి అయ్య
అజేయుడు గరుడుడు!
రాజ్యం సరిహద్దు ప్రాంతాల్లో తచ్చాడుతూ పట్టుబడ్డారని నలుగురు కోయ యువకులను వీరబాహు ఆదిత్యుడి వద్దకు తీసుకువచ్చాడు. వాళ్ళను విచారించిన ఆదిత్యుడు, పట్టాభిషేకం ముగిసేంత వరకు వాళ్ళకు ఎలాంటి హానీ చేయకుండా కాపలాలో ఉంచమని ఆజ్ఞాపించాడు.



అంగరక్షకుల దళనాయకుడితో కలిసి వీరబాహు ఆదిత్యుడి భవనానికి వచ్చాడు.
ప్రభూ, దళనాయకుడు తమకేదో వార్త తెచ్చాడు.
సరిహద్దు ప్రాంతంలో, ఇళ్ళ నుంచి యువకులు కనిపించడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి.
అందులో అసాధారణమైన దేమున్నది?


ఒకరి తరవాత ఒకరుగా కనిపించడం లేదు.
అసలు సంగతి తెలుసుకోవడానికి నేనే స్వయంగా వెళ్ళేవాణ్ణే....
అయితే, రాజుగారికి నీ అవసరం ఉంది...
...పట్టాభిషేకానికి వచ్చే అతిథులకు స్వాగతం పలికి వాళ్ళు బసచేయడానికి తగిన ఏర్పాట్లు చూడాలి కదా. ఇప్పుడు మన దృష్టి మరోవైపు మళ్ళించడానికి లేదు.
సరిహద్దులు జాగ్రత్తగా పరిరక్షింపబడుతున్నాయి.
వెలుపలికి వెళ్ళేవారి పట్ల కూడా కాపలా భటులు దృష్టి సారించాలి.
అవును, వీరబాహూ! ప్రస్తుతం వాళ్ళు లోపలికి వచ్చేవారిని మాత్రమే అడ్డుకుంటున్నారు.


నరబలుల వంటి వాటిని గురించి కూడా విన్నాను....
... అలాగా! గుహాలయం కుప్పకూలడంతో అవన్నీ అంతమై పోయాయనుకున్నాను. సరే మన జాగ్రత్తలో మనం ఉందాం. వీరబాహూ, రేపు ఉదయం పూజాది తతంగాలకు నేను సిద్ధం కావాలి.


అక్కడ కొండ గుహలో రవీంద్రదేవుడు భూతవైద్యుడితో ఉన్న తన తండ్రిని చూశాడు.


మనం చంద్రపురికి పంపిన కోయయువకులు తిరిగిరాలేదు. ఆదుర్దాగా ఉంది!
అది నాగబంధు భవిష్యద్వాణి!


నాన్నా, మనం ఆయన్ను నమ్మాలి.
నాకు సందేహం లేదు. అది జరిగి తీరుతుంది.


వాళ్ళను గురించిన ఆదుర్దా వద్దు. బలులు కొనసాగనీ, త్వరలో అద్భుతం జరుగుతుంది!


నిరుత్సాహ పడకండి ప్రభూ!


నిరుత్సాహం లేదు. అదే సమయంలో నా మిత్రుడు వజ్రపురి విక్రమసింహుడికి సందేశం పంపాను. మేము సహాధ్యాయులం. ఆయన తప్పక రాగలడు.


ఆయన రాక, మీలో ఉత్తేజం కలిగిస్తుంది!


చంద్రపురి వ్యవహారాలలో తలమునకలై పోవడం వల్ల, ఆయనతో సంబంధాలకే అవకాశం లేకుండా పోయింది.
ఆయన తప్పక రాగలడనీ, సాయపడగలడనీ భావిస్తున్నాను.


కోయయువకులు నరేంద్రదేవుడికి ఆహారం తీసుకువచ్చారు. భూతవైద్యుడూ, రవీంద్ర దేవుడూ అక్కడి నుంచి బయలుదేరారు.



తాత్కాలికంగా నిర్మించిన గుడిలో బలులకు ముందు జరిగే తతంగాలు ఆరంభమయ్యాయి.


కోయలు గద్దపిల్లలను అగ్నిగుండం లోకి వేశారు. మంటలు చెలరేగాయి.



నాగబంధు శిష్యులు గట్టిగా మంత్రాలు వల్లించడం ప్రారంభించారు.


భూతవైద్యుడూ, రవీంద్రదేవుడూ గుహాలయం వద్దకు రావడం కోయలు చూసి వారికి ఎదురువెళ్ళారు.


చంద్రపురి నుంచి ఏదైనా సమాచారం అందిందా?
లేదు. అయినా మేము సరిహద్దు ప్రాంతం నుంచి నలుగురు యువకులను పట్టి తేగలిగాం. వాళ్ళు బలికి సిద్ధం చేయబడుతున్నారు.


అయ్యా, తమ తండ్రి నుంచి సందేశం వచ్చింది. ఆయన మిమ్మల్ని వెంటనే చూడాలంటున్నారు!
ఆయనకు వజ్రపురి నుంచి సందేశం ఏదో వచ్చి ఉంటుంది!


రవీంద్రా, నువ్వు వెళ్ళు.
అవును, అది చాలా ముఖ్యమైనదే అయివుంటుంది!


వాళ్ళు గుహాలయం నుంచి వెళ్ళడం, భూతవైద్యుడు చూస్తూ నిలబడ్డాడు.


ఆహా, వచ్చావా! ఇదిగో వజ్రపురి ప్రధానమంత్రి. విక్రమసింహుడు నన్ను తప్పక గుర్తుంచుకుంటాడని చెప్పాను కదా!
-(ఇంకా వుంది)

విలక్షణమైన దృశ్యం

భయం పుట్టించే పువ్వులు



వంద సంవత్సరాలకోసారి పూత పూస్తాయని భావింపబడే వెదుళ్ళు ఈ సంవత్సరం (2006) పూతకు వచ్చాయి. మిజోరం, మణిపూర్, త్రిపుర, అస్సాంలాంటి ఈశాన్య రాష్ట్రాలలో ఇప్పటికే వెదురు పూయడం ఆరంభమయింది.

వెదుళ్ళు ఒక గడ్డి జాతికి చెందినవి. బొంగురుగా, దృఢంగా ఉన్న కాండాలు 60 ఏళ్ళపాటు ఏపుగా గడల్లా పెరుగుతాయి. ఆ తరవాతనే పూయడం ప్రారంభిస్తాయి. మనదేశంలో 20 రకాలకుపైగా వెదుళ్ళు ఉన్నాయి. పువ్వులు పసుపు పచ్చగాగాని, లేత ఎరుపు రంగులోగాని ఉంటాయి.


పూత తరవాత గింజలు అంటే విత్తనాలు పుట్టుకువస్తాయి. ఆ తరవాత చెట్లు ఎండిపోయి పడిపోతాయి. రుతుపవనాల రాకతో విత్తనాలు మొలకెత్తడం ఆరంభిస్తాయి. కొత్త విత్తనాలు పరిపక్వత చెంది మొలకెత్తి కొత్త వెదురు మొక్కలు ఎదగడానికి ఆరు సంవత్సరాలు పడుతుంది. మరో ఎనిమిది-పది సంవత్సరాలలో వెదురు పొదలు సిద్ధమవుతాయి. ఇవి 50-60 సంవత్సరాల కాలం బతుకుతాయి.

మరి, వెదురు పూచిందంటే ఎందుకు భయపడతారు? వెదురు పొదలన్నీ ఒక్కసారిగా పూతకు వస్తాయి. ఆ కారణంగా విరివిగా గింజలు తయారవుతాయి. ఎలుకలకు వెదురు విత్తనాలంటే మహా ఇష్టం. ఈ కాలంలో ఎలుకలు ఎక్కువవుతాయి. వెదురు విత్తనాలు అయిపోయాక ఎలుకలు పంట పొలాల మీద పడతాయి. దాంతో పంటల నష్టం ఏర్పడి, కరువు కాటకాలకు దారితీస్తాయి.

ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం వెదురు కోతకూ, వెదురు పెరిగే ప్రాంతాలలో వాటి రక్షణకూ, ఎలుకల నియంత్రణకూ తగినచర్యలు చేపట్టింది. అయినా, వెదురు పూచినప్పుడు కరువు కాటకాలూ రావడం కేవలం కాకతాళీయం అని కొందరు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు!

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :



కొమోడో డ్రాగన్స్

అద్భుతరసి ప్రధానమైన సాహసిగాథలలో భయంకర వింతవు గాలు వస్తూ ఉంటాయి. వాటిని గురించి పిల్లలు ఆసక్తిగా చదువుతారు.

ఇండోనేసియా కొమోడో దీవులలో కొమోడో డ్రాగన్స్ అనే వింత వు గాలు ఉన్నాయి. దాదాపు 10,000 సంవత్సరాలకు పూర్వం, మెగాలీనియా అనే చిన్న వింత ప్రాణులు ఆస్ట్రేలియా లో ఉండేవని చెబుతారు. మొదటి ప్రపంచయుద్ధ సమయంలో ఒకపైలట్ కొమోడోను కనుగొన్నాడు. డ్రాగన్లు పొడవాటి చీలిన నాలుకలు గల అతిపెద్ద మృగాలు. పొడవైన వాటి తోకలు చాలా బలమైనవి. శత్రువులను ఒక్కదెబ్బతో పడగొట్టగలవు. కొమోడో నోటిలో వ్యాధికారకాలయిన బ్యాక్టీరియా ఉండడం వల్ల గాయు పడిన వు గాలు గాయాలు నయంకాకుండా కొన్ని రోజులలో చనిపోతాయి. స్థానికులు 'ఓరా' అని పిలిచే ఈ వింత వు గాలు గొప్పగా ఈదగలవు అందు వల్ల వాటిని 'నీళ్ళ ము సళ్ళ' అని కూడా చెబుతారు. అవి 'మా నిటర్' అనే అతిప్రాచీనమైన బల్లుల జాతికి చెందినవి. నిజానికి ఇవి ప్రపంచంలోకెల్లా అతి పెద్ద బల్లులు!



మన పరిసరాలు

న్యాయమైన వ్యాపారం

ప్రాచీన గ్రీకు పట్టణం కార్థేజ్ వాసులు న్యాయమైన వ్యాపారానికి పేరు గాంచారు. హెరొడోటస్ అనే ప్రసిద్ధ చరిత్రకారుడు ఈ వ్యాపారులను గురించి వివరించాడు. ఓడలలో సరుకులతో వెళ్ళే ఈ వ్యాపారులు, ఓడలను రేవులో ఆపి, సరుకులను తీసుకువెళ్ళి సముద్ర తీరంలో పరచి తిరిగి వచ్చేవారు. ఆ తరవాత తాము వచ్చినందుకు సంకేతంగా ఓడల నుంచి పొగను ఆకాశంలోకి వదిలేవారు. ఈ పొగ కొన్ని మైళ్ళవరకు కనిపించేది. దాంతో అక్కడి ప్రజలు వచ్చి తీరంలో ఉన్న సరుకులను చూసి, తమకు నచ్చిన ధరను బంగారు నాణాలరూపంలో ఉంచి దాపులకు వెళ్ళిదాక్కునేవారు. వ్యాపారులు అప్పుడు ఓడల నుంచి దిగి వచ్చి తమకు చెందాల్సిన న్యాయమైన ధర వచ్చిందా లేదా అని చూసేవారు. అది తమకు గిట్టుబాటు ధర కాదనుకుంటే, మళ్ళీ ఓడలలోకి వెళ్ళి కాచుకుని ఉండేవారు.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?

చేపల సంగీతం



మావ్యూ లు గా చూస్తు చేపిలు వు న్ప పి ల్లా పాడలేమానిజవ్రే. అల్లు నా, కొన్ని చేపిలు సింగీత ధ్వను లను పిట్టించగలవని కను గొనబడింది.

వు ధ్యధరా సివు ద్ర ప్రాంతంలో ఉన్న 'సేృన ఫీషి' అనే చేపి, పిళ్ళను గట్టిగా నొక్కి సింగీత శబ్దాలను పిట్టిస్తుంది.

మద్దెల (డ్రవు) ధ్వనిలాంటి శబ్దాన్ని పిట్టించడంవల్లే ఒకరకం చేపికు 'డ్రవు ఫీషి' అనేపుర్ర పేట్టార్ర. ఈ శబ్దం 50 అడు గ్ర లకు ఆవలను న్న వు త్స్యకార్ర లకు వినిపించేంత గట్టిగా ఉంటు ంది!

మన దేశం క్విజ్

వరల్డ్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ జర్మనీలో జరుగుతున్నది. ఈ సందర్భంగా ఫుట్‌బాల్‌లో మనదేశానికి సంబంధించిన విశేషాలను ఈ క్విజ్‌లో చూద్దాం.



1. ఏషీయ న ఫుటుబాలలో వు నం బంగార్ర పతకాలు గెలుపొందినప్పుడు ఇండియా టీవు కేప్టిన్ను ఎవర్ర?

2. వు నదేశం ఒకే ఒక అంతర్జాతీయ ఫుటుబాల టోర్నవె ంటు జర్ర పిూ తు ంది. దానిపేరేవి టి?

3. నేషినల ఫుటుబాల ఛాంపీయ నోషిుల్లో విన్నర్‌కీ ఇద్దర్ర రన్నర్ అపులకీ ఇచ్చే ట్రోఫ లేవి టి?





4. అతి ప్రాచీనమైన ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఏది?

5. డిసీఎవు ఫుటుబాల టోర్నమెంట్ మొట్టమొదటి సారిగా ఎప్పుడు ఏర్పాటు చేయు బడింది?

(సివూ ధానాలు 66వ పుజీలో)



ఫోటో వ్యాఖ్యల పోటీ

ఈ ఫొటోలకు ఒక్క మాటలోగాని, చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయు గలరా? రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.



TATA NARAYANAMURTHY



TATA NARAYANAMURTHY

వ్యాఖ్యలను కాంపిటీషన్ పోస్టుకార్డు పైన రాసి ఈ నెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు సెప్టెంబర్ 2006 సంచికలో ప్రచురిస్తాం. ఉత్తమమైన వ్యాఖ్యకు రూ. 100 బహుమానం. ఫొటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097.

అభినందనలు

మే నెల పోటీ ఫలితాలు

టి. ఆంజనేయులు
2-2-1136/2/2
న్యూ నల్లకుంట
హైదరాబాద్ - 500 044.

ఫొటో వ్యాఖ్యల పోటీ:





మొదటి ఫోటో : ఏకాగ్రతతో......
రెండవ ఫోటో : వెలుగు నింపుకో!



సమాధానాలు :

1. 1951లో సైలెన్ ముస్తా: 1962లో చున్నీ గోస్వామి.
2. నెహ్రూ గోల్డ్ కప్; 1982లో కలకత్తాలో ప్రారంభించబడింది.
3. విన్నర్ - సంతోష్ ట్రోఫీ; ఫస్ట్ రన్నర్ అప్ - కమలా గుప్తా ట్రోఫీ; థర్డ్ రన్నర్ అప్ ట్రోఫీ: సంపంగి ట్రోఫీ.
4. డ్యూరండ్ కప్; 1888లో సర్ మోర్టిమర్ డ్యూరండ్ ప్రారంభించింది.
5. 1945లో.

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor: B. Viswanatha Reddi (Viswam)

DON'T SEARCH FOR ANSWERS!

- Who or what are Angelina, Santa Rosa and Wilson?
- If only he had appeared for the horse-riding test, he would have been selected for the Indian Civil Service. Who is being referred to here?
- Imagine A is 1, B-2, C-3, D-4..... X-24, Y-25, Z-26. How will you make a coded sentence in numbers to say "I love my school"?
- Can you make a chain of words with parts of the human body, from "head to foot"? There is no restriction on the number of words, but they must make a chain.
- Where will you go to see a sculpture of Maheshmurthi?
- Who are Kookoo's parents?

All the answers are in the July 2006 issue of Junior Chandamama. It's a treasure-trove of knowledge.


Junior
CHANDAMAMA

THE ONE-STOP COMPLETE FUN AND ACTIVITY MAGAZINE

NOW AVAILABLE AT YOUR NEAREST NEWS STAND FOR RS.15 PER COPY

PAY ONLY RS.150 FOR ANNUAL SUBSCRIPTION AND SAVE RS.30

For Further Details write to :
CHANDAMAMA INDIA LTD.,
82, Defence Officer's Colony,
Ekkatuthangal, Chennai - 600 097.



CHANDAMAMA(Telugu) JULY 2006
Regd. with Registrar of Newspaper for India No. 1114/57. Regd No. TN/CC(S)Dn/159/06-08
Licensed to post WPP - Inland No.TN/CC(S)Dn/84/06-08, Foreign No. 85/06-08